రేవంత్‌రెడ్డి ఫిర్ బీ రెడ్ డైరీ
అధికారులకు బెదిరింపులతో దాదాగిరీ
మనసులో ఎల్లో పార్టీపై ప్యారీ
ఏపీ లోకేశ్ మాడల్‌పైనే గురి

బేసిక్‌గా ఎంతైనా నాగ్‌పూర్ సవారీ
పైకి కాంగ్రెస్ టోపీ కమ్ ఖద్దరి
ఒక్క రేవంత్‌లో ఎన్నెన్నో షేడ్స్ మరి!
కాంగ్రెస్‌కు తప్పదు మరో'సారీ'

ఇల్లెందుల దుర్గాప్రసాద్

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

ఫన్‌టాస్టిక్

## సూట్ కేసులు మోసే ట్రైనింగ్...

**30 ఇయర్స్** ఇండస్ట్రీ నాయకులంతా గాంధీ భవన్‌లో నిలుచుని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో హస్తం బాస్ హాలులోకి ప్రవేశించి, మాట్లాడటం మొదలు పెట్టాడు.

'మీరంతా పార్టీలో సీనియర్‌లు, వయసులో పెద్దవాళ్లు అయి కూడా నేను వచ్చిన దాకా నిలబడే ఉండి నాకు గౌరవం ఇవ్వడం సంతోషం. నేను లోనికి వచ్చినప్పుడు నిలబడితే చాలు. ఇక మీరంతా కూర్చోవచ్చు' అన్నాడు.

'సీనియర్లం అన్నది నిజమే. కానీ మేం నెహ్రూ కుటుంబానికి బానిసలం. ఢిల్లీలో నిర్ణయం తీసుకొని మా నెత్తిన ఎవరిని రుద్దినా భరిస్తాం తప్ప, గౌరవించే ప్రసక్తే లేదు'. అని సీనియర్ మంత్రి గోపాల్‌రెడ్డి చెబితే అంతా చప్పట్లు కొట్టి సమర్థించారు.

'గౌరవానిది ఏముంది? మనకు ఎన్నికలు ముఖ్యం. ఈ సమయంలో రహస్య సమావేశానికి ముఖ్యులైన మీ అందరినీ ఎందుకు పిలిచానో చెబుతా. పార్టీ హై కమాండ్ మీ అందరికీ శిక్షణ ఇవ్వమని నన్ను ఆదేశించింది.'

'సూట్ కేసులు మోయడంలో తప్ప మీరు ఎందులో శిక్షణ ఇవ్వగలరు?' అని వెనుక నుంచి సీనియర్ కామెంట్ చేయడంతో అంతా లోలోపలే నవ్వుకున్నారు.

'వెనుక నుంచి ఈ మాట అన్నది ఎవరో కానీ, సరిగ్గా చెప్పారు. అధిష్ఠానం నన్ను హస్తం అధ్యక్షుడిగా ఎన్నిక చేసింది సూట్ కేసులు మోయడంలో అనుభవాన్ని చూసే. మీరంతా ఓటుకు నోటు కేసులో నేను పట్టు పడ్డానని చిన్న చూపు చూస్తారు. నిజానికి నాకు అదో మెడల్. అందులో నా నైపుణ్యాన్ని చూసే పార్టీ బాధ్యతలు అప్పగించారు'.

'సరే... ఎన్నికల్లో డబ్బులు ఎలా పంపించాలో చెబుతాను వినండి'

'ఉమ్మడి రాష్ట్రంలో సిమెంట్ మిక్సింగ్ లారీల్లో, పాల లారీల్లో, చివరకు అంబులెన్సుల్లో, టైర్లలో డబ్బులు తరలించిన ఘటనలు ఉన్నాయి. ఇవన్నీ అందరికీ తెలిసిపోయాయి. సూట్ కేసుల్లో నోట్ల కట్టలు తీసుకువెళితే సీసీ కెమెరాలు ఉన్నాయి. దొరికిపోతాం. నేను అలానే దొరికిపోయాను. మీ అందరికీ ఒక్కొక్కరికి విడిగా చెవిలో చెబుతాను' అని హస్తం అధ్యక్షుడు ఉపన్యాసం ముగించి ఒక్కొక్కరికి చెవిలో చెప్పి అందరినీ పంపించాడు.



****

'సార్... నేను మన చానల్ రిపోర్టర్‌ను. మీరు చెప్పినట్టు డబ్బుల సంచులు తీసుకువెళుతుంటే అందరినీ వదిలేసి నన్నే పోలీసులు పట్టుకున్నారు...'

'సార్... నేను రేకుల కంపెనీ నుంచి మాట్లాడుతున్నా. ఐటీ వాళ్లు రైడ్ చేసి ఎన్నికల కోసం దాచి పెట్టిన రూ.8 కోట్లు పట్టుకున్నారు'...అంటూ వరుసగా ఫోన్ కాల్స్ రావడంతో ఎన్నికల్లో ఉన్న ఛానల్ ఓనర్ తలపట్టుకున్నాడు.

నాకేనా ఇంకెవరికైనానా అని టీవీ చూస్తే ఖమ్మం కామందు రెడ్డివి రూ. 8 కోట్లు దొరికాయని టీవీలో వస్తున్నది.


సంపన్నుల ఇంటిపైనే ఐటీ దాడులా, పేదల ఇళ్ల పై దాడులు చేయరా? ఇదెక్కడి వివక్ష... అంటూ వీళ్ల అభిమానులు ధర్నాలు మొదలుపెట్టారు. సంపన్న నాయకుల ఇంటిపై కాదు దమ్ముంటే మా ఇళ్లపై దాడి చేయండి... అని తూగుతూ కొందరు నినాదాలు చేస్తున్నారు.

***

ఎన్నికల కోసం రహస్యంగా దాచి, తరలిస్తున్న డబ్బు గురించి ఐటీ వాళ్లకు ఎలా తెలిసింది. అంజనం వేసి కనుగొన్నట్టు అక్కడికే వచ్చి ఎలా పట్టుకున్నారు?... అని సీనియర్‌లు ఒకరికొకరు మాట్లాడుకోసాగారు.

'కొంపదీసి బాసే సమాచారం'... అని ఒకరు అంటుండగానే ... 'ఇది సీనియర్లను ఒక్క దెబ్బతో మట్టుపెట్టే కుట్ర'... అని అంతా భయంగా గుండెలపై చేయి వేసుకున్నారు.

■ మురళి





# 1952 కాంగ్రెస్ నెత్తుటి సంతకం

మొదటి పేజీ తరువాయి

షెల్స్ కాలేజీ ఆవరణలో ఇబ్బడిముబ్బడిగా పడసాగాయి. కొన్ని సిటీ కాలేజీని దాటి పక్కనే ఉన్న హైకోర్టులోనూ పడ్డాయి. కాలేజీ ప్రహరీని, తరగతి గదులను రక్షణ స్థావరాలుగా చేసుకున్న విద్యార్థులు.. పోలీసులను దీటుగా ఎదుర్కొన్నారు. కాస్త సద్దుమణిగిన తర్వాత.. మూకుమ్మడిగా మదీనా వైపు ఊరేగింపుగా బయల్దేరారు. 'పోలీస్ జులుం నశించాలి.. కాంగ్రెస్ ముర్దాబాద్' అని నినాదాలు చేస్తున్న విద్యార్థులపై మళ్లీ బాష్పవాయు గోళాల వర్షం కురిసింది. మళ్లీ సిటీకాలేజీని రక్షణగా చేసుకున్న విద్యార్థులు పోలీసులపై రాళ్లతో ప్రతిదాడికి దిగారు.

### సాహస విద్యార్థులు.. సాయుధ పోలీసులు

సిటీ కాలేజీకి సమీపంలో (పేట్లబుర్జు దగ్గర) నగర పోలీసు కమిషనరేట్ ఉండేది. అదే సమయంలో కొత్వాల్ శివకుమార్ లాల్ కారులో బయల్దేరాడు. ఆయన రాకను గమనించిన విద్యార్థులు యాభై మందికిపైగా ఒక్క ఉదుటన రోడ్డుపైకి వచ్చారు. పోలీసు కమిషనర్ కారుకు అడ్డం తిరిగారు. ఆయన్ను చుట్టుముట్టారు. విద్యార్థుల దాడికి కమిషనర్ యూనిఫాం చినిగింది. భుజాలపై ఉన్న బ్యాడ్జిలు ఊడిపడ్డాయి. చేతిగడియారం, కళ్లజోడు పగిలిపోయినయి. మళ్లీ పోలీసులు విజృంభించడంతో విద్యార్థులు సిటీ కాలేజీలోకి చేరారు. తుఫాన్ ముందు ప్రశాంతతలా కాసేపు ఉద్రిక్త వాతావరణం చల్లబడింది.



మరోవైపు విద్యార్థులు వందలుగా సిటీకాలేజీకి చేరుకోసాగారు. వీరిని కట్టడి చేయడం సాధ్యం కాదని కాంగ్రెస్ నేతలకు అర్థమైంది. ఆ పార్టీ నేతలు ప్రాణేశాచారి, బాకర్ అలీ అక్కడికి చేరుకున్నరు. అక్రమంగా ఉద్యోగాలు పొందిన గైర్ ముల్కీలను తొలగించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా, ఉద్యమాన్ని విరమించాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ఎత్తులను పసిగట్టిన విద్యార్థులు ఒక్క అడుగు వెనక్కి వేయలేదు. కొండా లక్ష్మణ్ బాపూజీ రంగప్రవేశం చేశారు. ఆయన ప్రయత్నాలూ ఫలించలేదు. నాన్ ముల్కీలపై కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేయాలని, వారిని ప్రభుత్వ కొలువుల్లోంచి తప్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

### సమయం: మధ్యాహ్నం 12 గంటలు

సిటీ కాలేజీ ప్రాంగణం విద్యార్థులతో సముద్రంగా మారింది. ఉద్యమానికి మద్దతు పెరుగుతున్న తీరు కాంగ్రెస్‌లో గుబులు రేపింది. వేలాది మంది విద్యార్థులు ఊరేగింపుగా మదీనా వైపు కదిలారు. అప్పటికే సిటీ కాలేజీకి చేరుకుందామని వివిధ ప్రాంతాల నుంచి బయల్దేరిన విద్యార్థులతో చార్మినార్, పత్తర్‌గట్టి పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఊరేగింపును అడ్డగించడాన్ని నిరసిస్తూ సమీపంలో ఏర్పాటుచేసిన పోలీసు ఔట్‌పోస్టుకు నిప్పుపెట్టేందుకు ప్రయత్నించారు. రెండు ఫైరింజన్లు రానేవచ్చాయి. మరోవైపు సిటీకాలేజీ నుంచి కదిలిన విద్యార్థి వాహినితో వీధులన్నీ నిండిపోయాయి. విద్యార్థుల నినాదాల్లో పోలీసుల హెచ్చరికలు కలిసిపోయాయి. ఖాకీల పద ఘట్టనలతో మదీనా ప్రాంతం భీతావహంగా మారిపోయింది. విద్యార్థి లోకం తగ్గకపోవడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెర్ర చేసింది.

### కాల్చిపారేయమన్న కాంగ్రెస్ పాలన

ప్రదేశం: మదీనా చౌరస్తా; సమయం: మధ్యాహ్నం 2 గంటలు

విద్యార్థి ప్రవాహాన్ని పోలీసులు మదీనా దగ్గర అడ్డగించారు. పోలీసు కమిషనర్ బషీర్ అహ్మద్ అక్కడే ఉన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌ను కాంగ్రెస్ నేతలు చెవికెక్కించుకోలేదు. నిరసన చేస్తున్నది మన బిడ్డలేనన్న సంగతీ విస్మరించారు. నగరం అట్టుడుకుతుంటే.. కాంగ్రెస్ చోద్యం చూసింది. ఫలితం మెజిస్ట్రేట్ కాల్పులకు ఆదేశాలిచ్చారు. రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు పోలీసులు. విద్యార్థులు వెరవలేదు. చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో తూటాలను ఎదుర్కోవాలని సిద్ధమయ్యారు.

మరుక్షణంలో.. కాంగ్రెస్ పార్టీది ఎంతటి పాషాణ హృదయమో తేటతెల్లం చేస్తూ పోలీసుల తుపాకుల్లోంచి తూటాలు పేలాయి. విద్యార్థులపై బుల్లెట్ల వర్షం. విద్యార్థి మహ్మద్ ఖాసీం కుప్పకూలిపోయాడు. 'బచ్చా మర్గయా' అన్న మాటలు దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనించాయి. విద్యార్థులు, వారికి మద్దతుగా వచ్చిన ప్రజలు సిటీకాలేజీకి పరుగుతీశారు. నలభై నిమిషాల తర్వాత మళ్లీ ప్రదర్శన బయల్దేరింది. విద్యార్థి ఉద్యమానికి మద్దతుగా విద్యావంతులు, రిక్షా కార్మికులు, రోజు కూలీలు, వ్యాపారులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. మదీనా దగ్గరికి సుమారు 40వేల మంది చేరుకున్నారు. అడ్డగించిన పోలీసులపై రాళ్లు విసిరారు. బస్సులను అడ్డుకున్నారు. ఖాకీలు లాఠీచార్జీ మొదలుపెట్టారు. ఎన్ని దెబ్బలు పడుతున్నా.. మాట మార్చలేదు విద్యార్థులు. 'గైర్-ముల్కీ గో బ్యాక్, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్' అంటూ గొంతుకను పెంచారే తప్ప.. వెనక్కి తగ్గలేదు.

ఎలాగైనా విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయాలన్నది కాంగ్రెస్ ఉద్దేశం. దానికి అనుగుణంగా మెజిస్ట్రేట్ మరోసారి కాల్పులకు ఆదేశాలు ఇచ్చారు. ఈసారి పేలిన తూటాలు విద్యార్థుల దేహాలను చీల్చుకుంటూ వెళ్లాయి. షేక్ మహబూబ్ వీపులో మూడు తూటాలు దిగాయి. అక్కడికక్కడే అతను చనిపోయాడు. అనేక మంది గాయపడ్డారు. ఆ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన నలభై ఏండ్ల జమాలుద్దీన్, పద్దెనిమిదేండ్ల రాములు ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. హైదరాబాద్ స్టేట్ వాసుల ధర్మబద్ధమైన 'నాన్ ముల్కీ గో బ్యాక్' పోరాటాన్ని రక్తసిక్తం చేసి.. విద్యార్థులను బలిగొన్న కాంగ్రెస్ తెలంగాణ చరిత్రలో మొదటి నెత్తుటి సంతకం చేసింది.

### శవాలూ ఇయ్యలే! ...

**ఆనాటి** విద్యార్థులందరూ సాయంత్రం ఫతేమైదాన్‌లో కలుసుకున్నారు. 'అమరుల త్యాగం వృథా కానివ్వం. రేపు ఉదయం ఉస్మానియా దవాఖాన దగ్గర అమరుల శవాలతోని ఊరేగింపు తీస్తాం'అని శపథం చేశారు. మర్నాడు వేలమంది విద్యార్థులు ఉస్మానియా దవాఖాన దగ్గరికి చేరారు. ప్రభుత్వం మరోసారి తన కర్కశత్వాన్ని నిరూపించుకుంది. 'శవాలను తెల్లవారుజామునే మీర్ ఆలం చెరువు దగ్గర ఖననం చేశామ'ని పోలీస్ కమిషనర్ చెప్పారు. 'మృతదేహాలను కుటుంబసభ్యులకు ఇవ్వకుండా ఖననం చేసే అధికారం మీకెక్కడిద'ని ప్రజలు పోలీసులను ప్రశ్నించారు. పౌరహక్కుల నాయకులు డాక్టర్ జయసూర్య, పద్మజా నాయుడు ముఖ్యమంత్రిని నిలదీశారు. 'బొందలు తవ్వి, శవాలు అప్పగిస్తామ'ని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. దయమాలిన కాంగ్రెస్ దురాగతానికి ఇదొక ఉదాహరణ. ప్రభుత్వ వైఖరితో ప్రజల్లో మరోసారి ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి పోలీసులు లాఠీలకు పని చెప్పారు. టియర్ గ్యాస్ ప్రయోగించారు. మరోసారి తుపాకులు మోగాయి. 15 నిమిషాల పాటు జరిగిన ఫైరింగ్‌లో మరో నలుగురు బిడ్డలు ప్రాణాలొదిలారు.

## ఓరుగల్లులో పుట్టిన కాక

మొదటి పేజీ తరువాయి

దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఆగస్టు 29న వేలాది మంది విద్యార్థులు ఊరేగింపు తీశారు. సిటీ కాలేజీ నుంచి బయలుదేరి అఫ్జల్‌గంజ్, మొజంజాహి మార్కెట్, అబిడ్స్, గోషామహల్, చాదర్‌ఘాట్ హైస్కూల్ వరకు జులూస్ కొనసాగింది. ఊరేగింపు గురించి తెలుసుకున్న పాతబస్తీ విద్యార్థులు ఆగస్టు 30న తరగతులు బహిష్కరించారు. 'మదరాసీస్ గో బ్యాక్, గైర్ ముల్కీ గో బ్యాక్' నినాదాలు చేశారు. అప్పటి నుంచి సెప్టెంబరు రెండో వారం వరకు తరగతుల బహిష్కరణ, సభలు, ర్యాలీలు జరుగుతూనే ఉన్నాయి.

### పోలీస్ హెచ్చరిక

హైదరాబాద్ నగరంలో 1952 ఆగస్టు 29న వేల మంది విద్యార్థులు సిటీ కాలేజీ నుంచి బయలుదేరి అబిడ్స్ వరకు ఊరేగింపు తీశారు. హైదరాబాద్ వీధుల్లో 'మదరాసీస్ గో బ్యాక్, గైర్ ముల్కీ గో బ్యాక్' నినాదాలతో జులూస్ తీస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. వరంగల్లు, హైదరాబాద్‌లో విద్యార్థులపై లాఠీ ఛార్జీలను నిరసిస్తూ తెలంగాణ, మరఠ్వాడా, గుల్బర్గా, బీదర్, ఔరంగాబాద్ ప్రాంతాల విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. విద్యార్థి ఉద్యమం హైదరాబాద్ స్టేట్ మొత్తం విస్తరించింది. రోజురోజుకూ ముల్కీ ఉద్యమానికి పెరుగుతున్న ఆదరణకు భయపడిన కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేతకు సిద్ధమైంది. 'నాన్ ముల్కీ ఉద్యమంలో మీ పిల్లలు పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆందోళనలో పాల్గొని, ఆస్తులు విధ్వంసం చేసే వారిపై చర్యలు తీసుకుంటం' అని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శివ్ కుమార్ లాల్ కరపత్రం విడుదల చేశిండు. సెప్టెంబరు 2న ఆ కరపత్రం పత్రికల్లో అచ్చయింది.

### శ్రీకృష్ణ కమిటీ లాగానే..

ముల్కీ ఉద్యమ ఘటనలపై జస్టిస్ జగన్ మోహన్ రెడ్డి కమిషన్ విచారణ చేపట్టింది. 'కాల్పుల్లో అమాయకులు చనిపోయినంత మాత్రాన చట్టబద్ధంగా జరిగిన కాల్పులను.. చట్ట విరుద్ధమైనవిగా ప్రకటించలేం' అని నివేదిక సమర్పించారు. మలిదశ ఉద్యమానికి ద్రోహం తలపెట్టేందుకు సలహాలు చెప్పిన శ్రీకృష్ణ కమిటీ లాగానే ఆనాటి జగన్‌మోహన్ రెడ్డి కమిటీ నివేదికా ఉన్నది.

### త్యాగాల బాటేసిన అమరులు

**వరంగల్‌లో** మొదలైన ముల్కీ ఉద్యమం హైదరాబాద్‌లో రక్తమోడింది. ఈ పోరులో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. 38 మంది తుపాకీ గుళ్ల దెబ్బలు తిన్నరు. లాఠీల దెబ్బలకు 147 మంది గాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దమననీతికి హైదరాబాద్ స్టేట్ కుతకుత ఉడికిపోయింది. జనాగ్రహం పసిగట్టిన ప్రభుత్వం సెప్టెంబరు 4, 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో కర్ఫ్యూ విధించింది. త్యాగాలతో ఎరుపెక్కిన ముల్కీ ఉద్యమం ఆ తర్వాత అణగారిపోయింది. కానీ, ఆనాటి విద్యార్థులు శపథం చేసినట్టు అమరుల త్యాగాలు వృథా కాలేదు. తెలంగాణ సాళ్లల్లో నాటుకున్న ఆనాటి త్యాగాల బీజాలు 1969లో స్వరాష్ట్ర ఆకాంక్షలై మొలకెత్తినయ్. లాఠీలకు వెనుదీయని ఓరుగల్లు బిడ్డల ముందడుగు, తూటాలకు వెరవని హైదరాబాద్ విద్యార్థి వీరుల త్యాగాలు ఈనాటి తెలంగాణకు బాటలుపరిచాయి.

## నాడు-నేడు

### • పిడికిట్లో ప్రాణం



వానొస్తే తంటా. ఎప్పుడు ఏ వంతెన కొట్టుకుపోతుందో తెలియని దుస్థితి ఒకప్పటి తెలంగాణది. జనగామ జిల్లా దేవరుప్పల వాగు పరిస్థితి ఇదే. వానకాలంలో వాగు దాటాలంటే ప్రాణాలు పణంగా పెట్టాల్సి వచ్చేది. భారీ వరదలకు లో లెవల్ వంతెన కొట్టుకుపోవడంతో ప్రయాణికులు గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకొని అవతలి గట్టుకు చేరేవారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు వాగు దాటడానికి నానా అవస్థలూ పడేవారు. అడుగులో అడుగు వేస్తూ భయంతో వణికిపోయేవారు.

### • ధీమాగా ప్రయాణం



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవరుప్పల వాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికింది. వాగుపై రూ.5 కోట్లతో హై లెవెల్ వంతెన నిర్మాణం పూర్తయింది. దీంతో ఇక్కడి ప్రజల ప్రయాణ కష్టాలు తొలగిపోయాయి. వంతెన దాటినప్పుడల్లా గతం ఎంత దుర్భరంగా ఉండేదో ఊహించుకుంటున్నారు జనం. తమ ప్రయాణాన్ని సాఫీగా సాగేలా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పుకొంటున్నారు.

సెలెబ్రిటీ స్పెషల్

### అభివృద్ధి కండ్లారా చూస్తున్నా..

**ఓ ఇరవై** ఏండ్ల క్రితం ఓ మారుమూల గ్రామానికి సినిమా షూటింగ్‌కు వెళ్లా. ఏదో చిన్న గ్రామం. సాయం కాలం చీకటి పడిన తర్వాత బయటికి రావడానికి భయంగా ఉండేది. స్ట్రీట్ లైట్స్ లేవు. అంతా చీకటి. కరెంటంటే కూడా వారికి తెలియదు. తాగు నీటి కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వచ్చేది. అదీ మన తెలంగాణ పరిస్థితి. 50-60 ఏండ్ల నుంచి తెలంగాణది ఇదే దుస్థితి. కరోనా తర్వాత ఈ మధ్య కొన్ని గ్రామాలకు షూటింగ్ కోసం వెళ్లా. మన తెలంగాణ పల్లెలను చూసి మతి చెడిపోయింది. ప్రతి ఇంట్లో కరెంటు. 24గంటల కరెంటు. ప్రతి ఇంట్లోనూ నల్లా. ఐదేసి, ఎనిమిదేసి కిలోమీటర్లు కావిడి పట్టుకొని నీళ్లు తెచ్చుకున్న వారిని అప్పుడు నా కండ్లారా చూశా. ఇప్పుడు తెలంగాణ వచ్చినంక.. మన అన్న కేసీఆర్ సీఎం అయ్యాక ఇంటింటికీ తాగునీరు రావడాన్ని నా కండ్లారా చూశా. ఇవన్నీ కేసీఆర్ అన్న తన కోసం చేశారా? కాదు కదా. మీ కోసం (ప్రజలు).. మన కోసం.. మనందరి కోసం చేశారాయన.



■ సత్య